క్లుప్తంగా

దుప్పట్లు పంపిణీ

ఖానాపూర్: పట్టణంలోని సాయినగర్ కాలనీలో ఉన్న విశ్వశాంతి పాఠశాలలో చదువుతున్న 10 మంది అనాథలైన విద్యార్థులకు బీఆర్ఎస్ నియోజకవర్గ నాయకుడు జాన్సన్ నాయక్ రూ.ఐదు వేల విలువైన దుప్పట్లు పంపిణీ చేశారు. పాఠశాలలో జరిగిన కార్యక్రమానికి ఆయన హాజరై మున్సిపల్ వైస్ చైర్మన్ కలీల్‌తో కలిసి విద్యార్థులకు అందజేశారు. కార్యక్రమంలో సుమన్, శ్రావణ్, బుచ్చాగౌడ్, ప్రసాద్, నాగేశ్, రాకేశ్, ఎర్రన్న, రమేశ్, చిన్నయ్య, సంతోష్, అజార్, షఫీ తదితరులు ఉన్నారు.

శ్రీకాంతాచారికి నివాళి

భైంసాటౌన్: తెలంగాణ అమరవీరుడు శ్రీకాంతచారికి భైంసాలో ఘన నివాళులర్పించారు. మంగళవారం శ్రీకాంతాచారి చౌరస్తాలో ఎమ్మెల్యే విఠల్‌రెడ్డితోపాటు వివిధ సంఘాల ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. విశ్వబ్రాహ్మణ సంఘం పట్టణాధ్యక్షులు గోపాల్, కార్యదర్శి సాగర్, రామకృష్ణాగౌడ్, సుంకెట పోశెట్టి తదితరులు పాల్గొన్నారు.

శ్రీఆదిత్య ఆస్పత్రికి అవార్డు



అవార్డు స్వీకరిస్తున్న వైద్యులు

నిర్మల్‌చైన్‌గేట్: జిల్లా కేంద్రంలోని శ్రీఆదిత్య సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రిని ఆరోగ్యశ్రీ విభాగంలో రాష్ట్రస్థాయి అవార్డు వరించింది. స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా రాష్ట్ర మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి చేతుల మీదుగా ఆసుపత్రి వైద్యులు డాక్టర్ స్వర్ణరెడ్డి, ప్రమోద్ చంద్రారెడ్డి ప్రశంసాపత్రం అందుకున్నారు. కార్యక్రమంలో కలెక్టర్ వరుణ్‌రెడ్డి ఉన్నారు.

నూతన కార్యవర్గం

ఖానాపూర్: పట్టణంలోని పద్మావతినగర్ యూత్ నూతన కార్యవర్గాన్ని మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా అడ్డగట్ల రాజన్న, అధ్యక్షుడిగా రాపెల్లి వెంకటేశ్, ప్రధాన కార్యదర్శిగా ఎగుర్ల మహేశ్, కోశాధికారిగా ఎన్నం ఆనంద్, ఉపాధ్యక్షులుగా ఎలిగేటి మహేందర్, రామ్, అన్వేశ్, సలహాదారులుగా నిమ్మల రమేశ్, లింగాల రాము, లక్ష్మణ్, బొంబాయి శ్రీనివాస్, అంకార్ అశోక్, అడెపు రవి, కుందారపు రాజేశ్ తదితరులు ఎన్నికయ్యారు.

అన్నాభావు సాఠే జయంతి

భైంసాటౌన్: పట్టణంలోని ఏపీనగర్‌లో అన్నాబావు సాఠే జయంతి మంగళవారం ఘనంగా నిర్వహించారు. అన్నాబావు సాఠే కమిటీ పట్టణాధ్యక్షులు గడేకర్ బాబు ఆధ్వర్యంలో సాఠే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం అన్నదానం చేశారు. కార్యక్రమంలో ఉత్తమ్ భలేరావు, అరవింద్, తదితరులు ఉన్నారు.

పరిహారం చెల్లించండి



మాట్లాడుతున్న రైతులు

కడెం: యాసింగి(ఏప్రిల్)లో కురిసిన అకాల వర్షాలకు దెబ్బతిన్న పంటలకు ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని మండలంలోని ధర్మాజీపేట్ గ్రామ రైతులు కోరారు. అకాల వర్షాలతో నువ్వు, మామిడి తదితర పంటలు దెబ్బతినడంతో అధికారులు సర్వే చేశారని.. ఐదు నెలలు గడిచినా పరిహారం అందించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో రైతులు అశోక్, కోటలింగం, కొమురయ్య, లక్ష్మణ్, ఎల్లయ్య, మల్లేశ్, పెంటయ్య తదితరులు ఉన్నారు.

సాధన సూరుల కళా ప్రదర్శన

కడెం: మండల కేంద్రంలో మంగళవారం పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సాధన సూరుల కళా ప్రదర్శన ఆకట్టుకుంది. నెత్తిన కట్టెలపొయ్యి వెలిగించి వంట చేయడం, వేప ఆకులతో పాములు, తేళ్లు చేయడం వంటి విన్యాసాలు ప్రదర్శించారు. ఈ కార్యక్రమం తిలకించేందుకు వివిధ ప్రాంతాల నుంచి జనం భారీగా తరలివచ్చారు.

వృద్ధాశ్రమంలో పండ్లు పంపిణీ



పండ్లు పంపిణీ చేస్తున్న సభ్యులు

నిర్మల్‌చైన్‌గేట్: జిల్లా కేంద్రంలోని సాగర్ కాలనీలో ఉన్న వృద్ధాశ్రమంలో శ్రీ శారద వెల్ఫేర్ అసోసియేషన్ (2001–02) పదో తరగతి బ్యాచ్ సరస్వతి శిశుమందిర్ బాగులవాడ ఆధ్వర్యంలో పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. కార్యక్రమం లో అసోసియేషన్ అధ్యక్షులు ఆదుముళ్ల శ్రీనివాస్, సెక్రెటరీ ఒడ్నాల వేదప్రకాశ్, సభ్యులు శ్యామ్, రాజ్‌కుమార్, సతీశ్, దినేశ్, పవన్, రాజేశ్, పురుషోత్తం, ఉమాకాంత్ తదితరులు పాల్గొన్నారు.

జెండా పండుగ

నిర్మల్‌లోని ఎన్టీఆర్ మినీ స్టేడియంలో విద్యార్థుల ప్రదర్శన





ఖానాపూర్‌లో జెండా వందనం చేస్తున్న ఎమ్మెల్యే రేఖానాయక్



కుభీర్‌లో జెండా ఎగురవేస్తున్న ఎంపీపీ లక్ష్మీబాయి



భైంసా ఏరియాస్పత్రిలో జెండా వందనం చేస్తున్న ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి



భైంసారూరల్: కార్యాలయంలో జెండా ఎగురవేస్తున్న ఎంపీపీ కల్పన

జిల్లావ్యాప్తంగా మంగళవారం పంద్రాగస్టు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఊరూరా, వాడవాడనా జాతీయజెండా రెపరెపలాడింది. విద్యాసంస్థలు, ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలతోపాటు రాజకీయ పార్టీల కార్యాలయాల్లో వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాఠశాలల్లో విద్యార్థుల ప్రదర్శనలు ఆకట్టుకోగా మహనీయుల త్యాగాలను ఉపాధ్యాయులు వివరించారు. భైంసా పోలీస్‌స్టేషన్‌లో ఏఎస్పీ కాంతిలాల్‌పాటిల్, ఏరియాస్పత్రిలో ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి, కోర్టు ఆవరణలో జడ్జి దేవేంద్రబాబు, ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో కోమల్ రెడ్డి, మున్సిపల్ కార్యాలయంలో వైస్‌చైర్మన్ జాబీర్‌అహ్మద్, ఏఎంసీ కార్యాలయంలో చైర్మన్ రాజేశ్‌బాబు జెండా ఎగురవేశారు. నిర్మల్ మున్సిపాలిటీలో వేడుకల అనంతరం చైర్మన్ ఈశ్వర్‌తో కలిసి మంత్రి ఐకేరెడ్డి గాంధీ పార్కులో మహాత్ముడి విగ్రహానికి నివాళులర్పించారు. నిర్మల్‌లో బీజేపీ కార్యాలయంలో ఆ పార్టీ పెద్దపల్లి జిల్లా ఇన్‌చార్జి రావుల రాంనాథ్, అయ్యన్నగారి భూమయ్య, కార్యకర్తలు పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ కార్యాలయం, క్యాంప్ కార్యాలయంలో డీసీసీ అధ్యక్షుడు కూచాడి శ్రీహరిరావు జెండా ఎగురవేశారు. జిల్లా కేంద్రంలోని పాన్‌గల్లీలో ఎంఐఎం ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. ఖానాపూర్‌లోని క్యాంపు కార్యాలయంతోపాటు పలు చోట్ల ఎమ్మెల్యే రేఖానాయక్ జాతీయ జెండా ఎగురవేశారు. మున్సిపల్ చైర్మన్ రాజేందర్, ఎంపీపీ మోహిద్, ఏఎంసీ చైర్‌పర్సన్ లక్ష్మి, తహసీల్దార్ పరిమళ్ భౌమిక్, సీఐ మోహన్ పాల్గొన్నారు. జగన్నాథ్‌రావు చౌరస్తాలో మాజీ ఎంపీ రాథోడ్ రమేశ్, పెంబి జెడ్పీటీసీ జానుబాయి, వైఎస్సార్‌టీపీ జిల్లా అధ్యక్షుడు లోక లక్ష్మారెడ్డి, మండల, పట్టణ అధ్యక్షుడు బలగం రమేశ్, పానగంటి నరేశ్ పాల్గొన్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు. **– సాక్షి, నెట్‌వర్క్**



నిర్మల్‌లో జెండా ఎగురవేస్తున్న కాంగ్రెస్ నాయకులు శ్రీహరిరావు



భైంసాలో జెండా వందనం చేస్తున్న ఏఎస్పీ కాంతిలాల్, సీఐ శీను



జిల్లా కేంద్రంలో జాతీయజెండాకు బీజేపీ నాయకుల వందనం



భైంసా కోర్టు ఆవరణలో జడ్జి దేవేంద్రబాబు, న్యాయవాదుల వందనం



మామడలో జెండా ఎగురవేస్తున్న ఎంపీపీ అమృత, నేతలు



లక్ష్మణచాంద: పీచరలో ర్యాలీ తీస్తున్న విద్యార్థులు



నర్సాపూర్(జి) తహసీల్దార్ కార్యాలయంలో..



దిలావర్‌పూర్‌లో జెండా వందనం



నిర్మల్ గాంధీపార్కులో మహాత్ముడికి పూలమాల వేస్తున్న మంత్రి ఐకేరెడ్డి, మున్సిపల్ చైర్మన్ ఈశ్వర్



తానూరు: ఎల్వి పాఠశాలలో విద్యార్థుల ప్రదర్శన



దస్తురాబాద్‌లో జెండా ఎగురవేస్తున్న తహసీల్దార్



ముధోల్‌లో అధికారుల జెండా వందనం



సోన్ మండలం న్యూవెల్మల్‌లో..



సారంగపూర్ తహసీల్దార్ కార్యాలయంలో



కుంటాలలో..



లోకేశ్వరం తహసీల్దార్ కార్యాలయంలో



నిర్మల్‌లోని పాన్‌గల్లీలో ఎంఐఎం నేతల వేడుకలు

బీజేపీ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ

దస్తురాబాద్: ఆజాదీకా అమృత్ మహోత్సవ్‌లో భాగంగా మంగళవారం బీజేపీ ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ మండల కేంద్రం నుంచి జన్నారం వరకు నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు హరినాయక్ మాట్లాడారు. ప్రధాని మోదీ పాలనలోనే దేశం అభివృద్ధి మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లేలా క్షేత్రస్థాయిలో కార్యకర్తలను సిద్ధం చేస్తున్నట్లు పేర్కొన్నారు. వచ్చే ఎన్నికల్లో బీజేపీ విజయం సాధించేలా అంతకుముందు మండలంలోని ఆర్మీ సైనికులను ఘనంగా సన్మానించారు.



బైక్ ర్యాలీలో బీజేపీ నాయకులు

కార్యక్రమంలో బీజేపీ మండలాధ్యక్షుడు లక్ష్మణ్, బీజేవైఎం మండలాధ్యక్షుడు శివ, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

మొక్కలు నాటిన నాయకులు



మొక్కలు నాటుతున్న ఎంపీపీ, సర్పంచ్

కుంటాల: మేరీ మిట్టి–మేరీ దేశ్, ఆజాదీకా అమృత్ మహోత్సవంలో భాగంగా మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో జాతీయ జెండాలు ప్రదర్శించి 75 మొక్కలు నాటారు. దేశం కోసం ప్రాణాలర్పించిన వీర సైనికులకు నివాళులర్పించారు. ఎంపీపీ గజ్జారాం యాదవ్, సర్పంచ్ సమత, ఎంపీడీవో దేవేందర్‌రెడ్డి, తహసీల్దార్ అహ్మద్‌ఖాన్, ఎంపీఓ రహీం, ఏపీవో నవీన్, రాజబాపు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు ఉన్నతస్థాయికి ఎదగాలి


లోకేశ్వరం: విద్యార్థులు ఉన్నత చదువులు అభ్యసించి ఉన్నత స్థాయికి ఎదగాలని మున్నూరుకాపు సంఘం మండలాధ్యక్షుడు మంద లింగన్న అన్నారు. మంగళవారం మండలంలోని అబ్దుల్లాపూర్‌లోని మున్నూరుకాపు సంఘం కల్యాణ మండపంలో పలువురిని సన్మానించారు. కన్కపూర్‌కు చెందిన గోపు మహేశ్ ఇటీవల ఆర్ఎస్సైగా ఎంపికయ్యాడు. పదో తరగతి ఫలితాల్లో ప్రతిభ కనబర్చిన కన్కపూర్ విద్యార్థులు నాగ పూజిత, సౌజన్య, నాగవర్షిణి, రాజూరకు చెందిన భరత్‌తోపాటు ఇంటర్ ఫలితాల్లో సత్తా చాటిన అబ్దుల్లాపూర్ విద్యార్థిని మనూషను మున్నూరుకాపు సంఘం కమిటీ సభ్యులు సన్మానించారు. కన్కపూర్ సర్పంచ్ నరేశ్, మున్నూరుకాపు సంఘం సభ్యులు కుంటాల భోజన్న, సాగర్, దేవన్న, ముత్యం, భూమన్న, రాజేశ్వర్, సంజీవ్, గంగాధర్, రాజు, సాయిలు, చిన్నన్న ఉన్నారు.



సన్మానం పొందిన వారితో సభ్యులు

వర్షాల్లేక ఎండుతున్న పంటలు

- జాడలేని వరుణుడు
- మండలంలో వర్షాధార పంటల సాగే అధికం
- వానల కోసం ఎదురుచూస్తున్న వైనం



లక్ష్మణచాంద సమీపంలో ఎండుతున్న మొక్కజొన్న



రాచాపూర్ సమీపంలో ఎండుతున్న పంట

లక్ష్మణచాంద: మండలంలో కొద్ది రోజులుగా వర్షాల్లేకపోవడంతో పత్తి, సోయా, మొక్కజొన్న పంటలు ఎండిపోతున్నాయి. దీంతో వానలనే నమ్ముకొని పంటలు సాగు చేసిన పలువురు రైతులు గోస పడుతున్నారు. వరుణుడు కరుణించి.. తమ పంటలను కాపాడాలని ఆకాశం వైపు దీనంగా చూస్తున్నారు. బోరుబావులు, వాగుల సమీపంలో ఉన్న రైతులు ఎలాగోలా తమ పంటలకు నీటిని అందిస్తూ కాపాడుకుంటున్నారు. నీటి సౌకర్యం లేని వారు తమ కళ్ల ముందే పంటలు ఎండిపోతున్నా.. ఏం చేయలేక మౌనరోదన అనుభవిస్తున్నారు.

మండలంలో సాగు ఇలా..

వానాకాలంలో లక్ష్మణచాంద మండలంలో వివిధ రకాల పంటలు 18వేల ఎకరాల్లో సాగవుతున్నాయని వ్యవసాయాధికారులు తెలిపారు. మొక్కజొన్న 3,600 ఎకరాల్లో, వరి 11,000 ఎకరాల్లో, పసుపు 2,800 ఎకరాల్లో, సోయా 150 ఎకరాలు, పత్తి 270 ఎకరాలు, కందులు 100 ఎకరాలు, మినుములు 40 ఎకరాలు, పెసర 40 ఎకరాల్లో సాగు చేసినట్లు పేర్కొన్నారు.

ఏం చేయాలో తెలియని స్థితిలో అన్నదాతలు..

బోరుబావులు, వాగులు, చెరువులు సమీపంలో ఉన్న రైతులు తమ పంటలకు నీటి తడులు అందించి కాపాడుకుంటున్నారు. 24 గంటలు చేన్ల వద్దే ఉంటూ మోటార్ల ద్వారా నీటిని అందిస్తున్నారు. కానీ మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన పలువురు రైతులు వర్షంపైనే ఆధారపడి పంటలు పండిస్తున్నారు. వాటికి నీటివసతి లేకపోవడంతో పంటలను ఎండల తీవ్రత నుంచి ఎలా కాపాడుకోవాలో తెలియడం లేదని వాపోతున్నారు.

వానదేవుడు కనికరించాలి..



ఎకరంన్నరలో మొక్కజొన్న సాగు చేశా. గత 12 రోజులుగా వర్షాల్లేకపోవడంతో పంటలు ఎండిపోయే దశకు చేరుకున్నాయి. ఏం చేయాలో తెలియడం లేదు. ఇప్పటికైనా వాన దేవుడు కనికరించాలి.
– సాయన్న, పొట్టపెల్లి

పగలు, రాత్రి చేనులోనే



వర్షాల్లేకపోవడంతో పంటలను కాపాడుకునేందుకు ఇబ్బంది పడుతున్నాం. కుటుంబసభ్యులతో కలిసి మూడు రోజులుగా పగలు, రాత్రి తేడా లేకుండా చేను వద్దే ఉంటూ బోరుబావుల ద్వారా పంటలకు నీటి తడులు అందిస్తున్నాం.
– ముత్తన్న, పీచర

చదువుతోనే గౌరవం, గుర్తింపు

భైంసాటౌన్: సమాజంలో చదువుతోనే గౌరవం లభిస్తుందని.. విద్యార్థులు బాగా చదువుకోవాలని భైంసా ఏఎంసీ చైర్మన్ రాజేశ్‌బాబు అన్నారు. భైంసాలోని బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాలలో కిష్టాబాయి, గన్యానా యక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంగళవారం పలువురు విద్యార్థినులకు నగదు బహుమతి అందజేశారు. గతేడాది పదో తరగతి ఫలితాల్లో మొదటి స్థానంలో నిలిచిన జాదవ్ ప్రవళికకు రూ.5వేలు, రెండోస్థానంలో నిలిచిన రాథోడ్ మనూషకు రూ.3వేల బహుమతి అందించారు. ప్రధానోపాధ్యాయురాలు స్వర్ణమంజుల, ఉపాధ్యాయులు, వార్డెన్ కవిత తదితరులున్నారు.



బహుమతి అందిస్తున్న రాజేశ్‌బాబు

ఇచ్చిన హామీ మేరకు రుణమాఫీ

ఖానాపూర్: ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు సీఎం కేసీఆర్ రూ.లక్ష పంట రుణాలను మాఫీ చేశారని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు, ఏపీపీఎస్సీ మాజీ సభ్యుడు పైడిపల్లి రవీందర్‌రావు అన్నారు. మంగళవారం పట్టణంలోని ఆయన నివాసంలో విలేకరులతో మాట్లాడారు. తెలంగాణ అన్ని రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తుందన్నారు. రైతును రాజును చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తోందన్నారు. సమావేశంలో కల్వకుంట్ల నారాయణరావు, సాగి లక్ష్మణ్‌రావు, గంగారావు, సురేశ్, రాజన్న, రాములు, సుదర్శన్, సంజీవ్‌రావు, అశోక్‌రావు, రమేశ్, రాజన్న, గంగాధర్, ఇందిర తదితరులు ఉన్నారు.

సన్మానం

దిలావర్‌పూర్: మండల కేంద్రంలో లైబ్రేరియన్‌గా పని చేస్తున్న సంజీవ్ రెడ్డి ఇటీవల రాష్ట్రస్థాయిలో ఉత్తమ లైబ్రేరియన్‌గా అవార్డు అందుకున్నారు. మంగళవారం స్వాతంత్య్ర దినోత్సవం అనంతరం గ్రంథాలయ ఆవరణలో ఆయనను నాయకులు, పాఠకులు సన్మానించారు.

సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, ఐహికంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
నిర్మల్
90106 10882
99122 20764
Office mail : nzbadvt@gmail.com

సాక్షి పాఠక మహాశయులకు విజ్ఞప్తి
మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా, లేక సాక్షికి బదులుగా ఇతర దిన పత్రికలు వేస్తున్న యెడల ఈ ఫోన్ నంబర్లకు ఉదయం 7.00 గం॥ల నుండి రాత్రి 8.00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే తగు చర్యలు తీసుకోబడును.
నిర్మల్ మరియు ముధోల్ :
జి.గంగాధర్ - 7997958182
టోల్ ఫ్రీ నెం. : 1800 425 9899